**Surya, Hyderabad, July 28 2012**

# ఐటీ అంటే ఇండియన్ టాలెంట్: పొన్నాల

సిటీబ్యూరో, మేజర్‌న్యూస్: ఐటీ అంటే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీయే కాదు ఇండియన్ టాలెంట్ అని మంత్రి పొన్నాల లక్ష్మయ్య పేర్కొన్నారు. శుక్రవారం కింగ్‌కోఠిలోని భారతీయ విద్యాభవన్‌లో టాటా కన్సల్టేన్సీ సర్వీసెస్ నిర్వహించిన ఐటీ రంగానికి సంబంధించిన ఐటీ విజ్-2012 క్విజ్ పోటీలు జరిగాయి. జాతీయ స్థాయిలో ప్రతియేటా జరిగే క్విజ్‌పోటీలలో హైదరాబాద్ విద్యార్థులు ప్రతిభను చాటారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిభను చూస్తుంటే భవిష్యత్తులో ఐటి ఉజ్వలంగా ఉంటుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.